
# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 16 | జూన్ | 2023 | పేజీలు : 6



# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ దృఢ సంకల్పం

## మారిన పల్లెల రూపురేఖలు

## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, జూన్ 15(మనం బ్యూరో):** అన్ని ప్రాంతాలు సమానంగా ప్రగతి సాధించాలనే ఉద్దేశంతోనే గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో గ్రామాల స్వరూపమే మార్చేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని గురువారం పల్లె ప్రగతి దినోత్సవంలో భాగంగా జిల్లాలో రఘునాథపాలెం మండలంలోని నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సూర్య తండా, పుటాని తండా, కొర్లబొడు తండా, బధ్యా తండా, జింకలతండా, హర్య తండా గ్రామాల్లో మంజూరైన గ్రామ పంచాయతీ భవనాలు ఒక్కో భవనం రూ. 20 లక్షల మొత్తంతో నిర్మించనున్న ఆయా నిర్మాణ పనులకు గురువారం మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందన్నారు. కేవలం ఎనిమిదేండ్లలోనే ఎంతో పురోగతి సాధించామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంతోపాటు కాల్వలకు మరమ్మతులు, చెరువుల పూడికలు చేయడంతో 2లో..

# తెలంగాణ పట్టణ ప్రగతి, గిరిజనోత్సవం

## కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి

## – జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 15 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాలలో భాగంగా నేడు నిర్వహించనున్న పట్టణ ప్రగతి, రేపు నిర్వహించనున్న గిరిజనోత్సవ కార్యక్రమాలపై మున్సిపల్, ఐటిడిఎ ఏపీఓ జనరల్ అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో జాతీయ జెండా ఎగురవేయాలని, అనంతరం పట్టణ ప్రగతి ద్వారా మున్సిపాలిటీ లకు వచ్చిన నిధులు వివరాలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా పట్టణ ప్రజలకు జరిగిన లబ్ధిని, పట్టణంలో నిర్మించిన మౌలిక వసతుల వివరాలను తెలియచేయాలని చెప్పారు. మున్సిపాలిటీలల్లో పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిర్వహణ ద్వారా పారిశుద్ధ్యం, పచ్చదనం గణనీయంగా మెరుగుపడిన తీరును వివరించాలన్నారు. జాతీయ స్థాయిలో పట్టణాభివృద్ధిలో సాధించిన అవార్డుల వివరాలను తెలియజేయాలని చెప్పారు. పట్టణాల్లో నిర్మిస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ల గురించి, వైకుంఠధామాల నిర్మాణం గురించి, డంప్ యార్డుల గురించి, అర్బన్ ఫారెస్ట్, పార్కుల నిర్మాణం, పచ్చదనాన్ని పెంపొందించేందుకు 10 శాతం గ్రీన్ బడ్జెట్ కేటాయించడం తదితర అభివృద్ధి అంశాల గురించి ప్రముకంగా ప్రస్తావించాలని చెప్పారు. నాడు – నేడు ఫార్మాట్లలో పట్టణాల్లో జరిగిన అభివృద్ధి గురించి, ప్రజా సంక్షేమానికి మరియు పురపాలక శాఖ ద్వారా వస్తున్న నిధుల వివరాలతో పట్టణాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటుతో పాటు ప్రగతిపైఫొటోలతో కరపత్రాలు తయారు చేసి సభలో పంచాలని చెప్పారు. దేశానికే దిక్సూచిగా టీఎస్ బి పాస్ చట్టం తీసుకొచ్చిన సంగతి, తద్వారా సులువైన 2లో..

# పల్లె ప్రగతి ... ప్రజల జీవన ప్రమాణాలను పెంచింది...

## గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, జూన్ 15 (మనం ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన పల్లె ప్రగతి ప్రజల జీవనం ప్రమాణాలను మెరుగుపరిచిందని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ అన్నారు.గురువారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ...ఒకప్పుడు తండాలలో త్రాగునీరు ఉండేది కాదని విద్యుత్తు అంతరాయాలతో రైతులు అల్లాడి పోయేవారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుతో నాణ్యమైన 24 గంటల విద్యుత్తు మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటి సౌకర్యాలు మెరుగుపడటం కష్టాలకు చెక్కు పెట్టడం జరిగిందన్నారు.గ్రామపంచాయతీలను పారిశుద్ధ్యంలో మెరుగుపరిచేందుకు పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాల అభివృద్ధి ట్రాక్టర్లు ట్రాలీలు ట్యాంకర్లను సమకూర్చుకొని తడి పొడి చెత్త సేకరణలతో సెగ్రి గేషన్ షడ్స్ డంపింగ్ యాడ్స్ నిర్మించుకోవటమే కాక వ్యర్థాలను ఎరువుగా మార్చుకొని ఆదాయం సమకూర్చుకోవడం తెలంగాణకే చెల్లిందన్నారు.మానుకోట 100 కోట్ల అభివృద్ధి తో పురోగతిలో ఉందన్నారు సంక్షేమ పథకాలకు దివంగత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిరునామా కాగా దానిని శాశ్వతంగా రూపకల్పన చేసింది రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావే అన్నారు.జలగం వెంగళరావు పరిశ్రమలు నెలకొల్పారని ఈ విధంగా ఒక్కొక్క ముఖ్యమంత్రి ఒక్కొక్క సంక్షేమానికి నిదర్శనంగా నిలిస్తే అన్ని సంక్షేమ పథకాలకు కేసీఆర్ నిలిచారన్నారు పోలీస్ శాఖలో 33 శాతం రిజర్వేషన్లు ఆరు శాతంగా ఉన్న గిరిజన ఉద్యోగాల రిజర్వేషన్లు 10 శాతం కు పెంచుకోవడం జరిగిందన్నారు ఏడు శాతం అడవులు పెరిగినట్టుగా తెలియజేశారు వేసవి వచ్చిందంటే సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించుకుంటామని, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడం తిరుగులేని శక్తిగా ఎదుగుతున్నామన్నారు గతంలో కేంద్ర పథకాలకు 80 శాతం నిధులు ఉంటే 20% రాష్ట్రాలు భరించేవని నేడా పరిస్థితి లేదని కేంద్రమే 20 శాతం ఉంటే రాష్ట్రం 80% భరిస్తున్నది అన్నారు ప్రజల్లో చైతన్యం పెరిగిందని కొత్తగూడ మారుమూల మండలం లోని గిరిజనులు మొండ్రాయి గూడెంలో తమ గ్రామంలో 370 ఎకరాలకు పోడు పట్టాలు లభిస్తున్నాయని ఈ వేడుకకు అధికారులు రావాలని కోరడం చాలా ఆనందంగా ఉందన్నారు గతంలో మంచం పట్టిన మన్యం వంటి కథనాలతో వార్తలు వచ్చేవని నేడు వైద్యం ప్రజల చెంతకు వెళ్లిందన్నారు.జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ గ్రామపంచాయతీలు పారిశుద్ధ్యం మెరుగుపరచడంతో అంటూ వ్యాధులు దూరమయ్యాయని నేడు డయేరియా వంటి వ్యాధులు కనుమరుగయ్యాయి అన్నారు .మరో విశిష్ట అతిథి మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ పల్లె ప్రగతిని ప్రత్యక్షంగా ఆస్వాదించానన్నారు గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు సాకారం దిశగా కొనసాగుతున్నది అన్నారు గ్రామాలు సుభిక్షంగా వర్ధిల్లుతున్నాయని త్రాగునీటిలోనూ పారిశుద్ధ్యంలోనూ ప్రజల వెతలు తీరాయి అన్నారు గతంలో సంవత్సరం ఆదాయం 28 కోట్లు ఉండగా నేడు 98 కోట్లకు చేరుకున్నది అన్నారు.అనంతరం నర్సరీలు పల్లె ప్రకృతి వనాలు వేస్ట్ 2లో..

# ఫైళ్ల నిర్వహణ ఈ–ఆఫీస్ ద్వారా చేపట్టాలి

## అధికారులకు కలెక్టర్ ఆదేశం



**ఖమ్మం, జూన్ 15(మనం బ్యూరో):** ఫైళ్ల నిర్వహణ ఈ–ఆఫీస్ ద్వారా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఐడిఓసి లోని వివిధ కార్యాలయాలు పరిశీలించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఆరోగ్యశ్రీ, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ శాఖ, కలెక్టరేట్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా ఉపాధికల్పనాధికారి, జిల్లా టూరిజం అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, సెర్ప్ కార్యాలయాలను ఆయన తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బంది వివరాలు, ఎవరు ఏ ఏ విభాగాల విధులు నిర్వర్తించేది అడిగి తెలుసుకున్నారు. పాత ఫైళ్లను నిబంధనల మేరకు ఖండనము చేయాలని, అవసరం లేని ఫైళ్లను తొలగించాలని అన్నారు. పాత ఫైళ్ళతో డస్ట్ ఏర్పడి, ఆరోగ్య సమస్యలు వస్తాయని, అనవసరంగా భద్రపర్చడంతో నిల్వ సమస్యలు వస్తాయని అన్నారు. రన్నింగ్ ఫైళ్లు, నిబంధనల మేరకు భద్రపర్చాల్సిన ఫైళ్లు మాత్రమే ఉండాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్ విభాగం, ఎన్నికల విభాగాల్లో ఇంటర్నెట్, పవర్ పాయింట్ల సమస్యలు పరిష్కరించినట్లు, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం లోపల మంచి వాతావరణం ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 7 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

**గార్ల జూన్ 15(మనం న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న 7 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న పట్టుకొని కేస్ నమోదు చేశారు. గురువారంనాడు బుద్ధారం ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఎర్రుపాలెం గ్రామానికి చెందిన సయ్యద్ జిన అనే మహిళా అంజనాపురం గ్రామం చెందిన మూడు బిచ్చ ఆటోలో సుమారు 7 వేల విలువగల ఏడు క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని గార్లకు తీసుకొని వస్తుండగా పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపారు.

## విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి :

**ఖమ్మం, జూన్ 15(మనం బ్యూరో) :** విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ రఘునాథపాలెం మండలం సూర్యాతండా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంత మంది పిల్లలు ఉన్నది, పిల్లలకు యూనిఫాం, పుస్తకాల పంపిణీ జరిగింది అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు బేసిక్స్ చెప్పాలని, చదువుపై శ్రద్ధ కలిగేలా చూడాలని అన్నారు. పాఠశాలలో నమోదులు పెంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో గ్రుడ్లు, సరుకులు పరిశీలించారు. మంచి సన్న బియ్యం వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. సరుకులు పూర్తిగా అయిపోయే వరకు చూడక, ముందస్తుగా తెచ్చుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్ ఉన్నారు.

## పల్లెల్లో పల్లెప్రకృతి...

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 15 (మనం న్యూస్):** మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామపంచాయతీలలో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, హరితహారం కార్యక్రమాలు లాంటివి గ్రామపంచాయతీలలో సమగ్ర అభివృద్ధి చెందిందని, గ్రామపంచాయతీలు పారిశుద్ధ్య విషయంలో పారిశుద్ధ్య కార్మికులకు కీలకపాత్ర ఉందని, వారి వల్లే గ్రామపంచాయతీలు పరిశుభ్రంగా ఉన్నాయన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం, గౌరవించడం, మన సాంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నున్న బసవయ్య, బుజ్జి, ఎస్.కె రహీం, పంచాయతీ సిబ్బంది, అధికారులు,పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**దమ్మపేట, జూన్ 15(మనం న్యూస్) :** దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక విజయాలు సాధించిందని ఆయన తెలియజేశారు తదనంతరం వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు కరెంటు కోతలు విపరీతంగా ఉన్నాయని, నేడు 24 గంటలు కరెంటు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. అలాగే 200 రూపాయలు ఉండే పెన్షన్‌ను 2 వేలకు, అదేవిధంగా వికలాంగులకు 3000 రూపాయలు ఇవ్వడం చాలా గొప్ప విషయం అని అన్నారు. రైతుబంధు, రైతు బీమా ఇచ్చి రైతులను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు ఎంపీపీ సోయం ప్రసాద్ వైస్ సర్పంచ్ దారా యుగంధర్ వార్డు మెంబర్లు పగడాల రాంబాబు కిన్నెర నాగరాజు రాజీని రాంబాబు పంచాయతీ సిబ్బంది పందేటి చెన్నారావు గొర్రెపాటి బసవయ్య గంగాధర్ రాఘవులు అన్నవరం సింగ్ రామకృష్ణ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి'కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాయల

**నేలకొండపల్లి, జూన్ 15(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్కకు టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 91వ రోజు నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న పాదయాత్ర శిబిరం వద్ద సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రీ పోతుల అంజని, ఓబీసీ నాయకులు బోయిన వేణు పాల్గొన్నారు.



# తెలంగాణ పట్టణ ప్రగతి, గిరిజనోత్సవం

మొదటి పేజీ తరువాయి)

నిర్మాణ అనుమతుల ప్రక్రియ వంటి అంశాలను హైలైట్ చేయాలని చెప్పారు.జీవో 58, 59 తదితర జీఓల ద్వారా పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లకు పట్టాలు అందజే సిన విధానం గురించి ప్రముఖంగా ప్రస్తావించాలని ఆయన వివరించారు. ఉత్తమ మున్సిపాలిటీల వార్డు కౌన్సిలర్లకు, చైర్మన్లకు, మేయర్లకు, ఉద్యోగులకు సన్మానం చేయాలిని చెప్పారు. మున్సిపాలిటీ లల్లో పండుగ వాతావరణం ఉండాలని చెప్పారు. మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులను మన అతిదులుగా ఆహ్వానించాలని, భోజన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అలాగే జూన్ 17వ తేదీ శనివారం నిర్వహించనున్నతెలంగాణ గిరిజనోత్సవం గురించి ప్రస్తావిస్తూ గిరిజన గ్రామాల్లో సభలు, గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించాలని చెప్పారు. గిరిజనుల చిరకాల వాంఛను తీరుస్తూ తండాలకు, గూడేలకు గ్రామ పంచాయతీ హోదా కల్పించిన తీరును, విద్య, ఉద్యోగాల్లో ఎస్టీల రిజర్వేషన్స్ 10 శాతం పెంచిన అంశాలను ప్రముఖంగా ప్రస్తావించాలని చెప్పారు.హైదరాబాద్ లో బంజారా భవన్, ఆదివాసి భవన్ నిర్మాణం చేసిన విషయాలను హైలైట్ చేయాలన్నారు. కుమ్రం భీం, సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్న విషయాన్ని తెలియచేయాలని చెప్పారు. సమ్మక్క సారక్క జాతరను రాష్ట్ర జాతరగా నిర్వహిస్తున్న తీరును, అందుకోసం భారీగా నిధులు వెచ్చిస్తున్న తీరును ప్రస్తావించాలన్నారు. వివిధ జాతరలకు ప్రభుత్వ ఆర్థిక సాయం చేస్తున్న తీరును తదితర వివరాలను వెల్లడించాలని పేర్కొన్నారు. గిరిజనోత్సవం నిర్వహణకు భద్రాచలం ఐటిడిఎ ప్రాంగణంలో ఉన్న గిరిజన భవనాన్ని వేసుకలు నిర్వహణకు. ముస్తాబు చేయాలని ఏపీఓ జనరల్ డేవిడ్ రాజుకు సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఐటిడిఎ ఏపీఓ జనరల్ డేవిడ్ రాజు, కొత్తగూడెం, ఇల్లందు, పాల్వంచ, మణుగూరు మున్సిపల్. కమిషనర్లు రఘు, అంకుష్ వలి, శ్రీకాంత్, ఉమా మహేశ్వర రావు, పట్టణ ప్రగతి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెప్రగతి..ప్రజల జీవన

మొదటి పేజీ తరువాయి)

మేనేజ్మెంట్ ద్వారా కంపోస్ట్ తయారీ అవెన్యూ ప్లాంటేషన్ మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాచర్లను వన సేవకులను పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు ఎంపీలు ఎంపీడీవోలు అతిథులు ఘనంగా సన్మానించారు.అంతకుముందు పల్లె ప్రగతి పై చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయగా మంత్రి వీక్షించారు సమావేశ మందిరంలో పల్లె ప్రకృతిపై వీడియో ప్రదర్శింపజేశారుఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ శిక్షణ కలెక్టర్ పింకేష్ కుమార్ జడ్పీ సీఈవో రమాదేవి మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి తొర్రూరు జడ్పిటిసి శ్రీనివాస్ బయ్యారం ఎంపీపీ మౌనిక జిల్లా పంచాయతీ అధికారిని నర్మదజిల్లా అధికారులు ఎంపీడీవోలు వాచర్లు పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధే...

మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో పుష్కలంగా త్రాగు, సాగు నీరందుతుందని, వలసలు వెళ్లిన వారు స్వగ్రామాలకు వచ్చి పని చేసుకుంటున్నారన్నారు. గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. రఘునాథపాలెం మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా, మండలంలోని 20 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నట్లు, ఇప్పుడు మొత్తం 37 గ్రామ పంచాయితీలు ఉన్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తాండాలను గ్రామ పంచాయితీలు మార్చి, గిరిజనుల తండాలకు గిరిజనులనే పాలకులుగా చేసిందన్నారు. తాండాలు, గూడెంలలో అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యుత్తు, రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు తదితర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణలో మాదిరిగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ విధానం ఎక్కడా లేదన్నారు. లో–ఓల్టేజీ సమస్యలు అధిగమించేందుకు రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒక సబ్స్టేషన్ను ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, మండలంలో 20 గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు కాగా, గురువారం 7 గ్రామ పంచాయతీ భవనాలకు శంఖుస్థాపన చేసుకున్నట్లు, మిగతా వాటికి ఈ నెల 17న చేపట్టే గిరిజనోత్సవం నాడు శంఖుస్థాపనలు చేయనున్నట్లు ఆయన అన్నారు. మారుమూల తాండాల్లో రోడ్లు అద్దాల్లా మెరుస్తున్నాయని, అన్ని చోట్ల అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామని ఆయన తెలిపారు. పొలాలకు మట్టి రోడ్లతో దారులు నిర్మించుకున్నట్లు ఆయన అన్నారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవనాలు నిర్మించుకొని ప్రారంభించుకున్నట్లు, అన్ని కార్యాలయాలు మండలంలోని ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో ట్రాక్టర్, ట్యాంకర్, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, పట్టణంలో ఉన్న అన్ని సౌకర్యాలు గ్రామాలలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల సర్పంచ్, ప్రజాప్రతినిధులను సన్మానించారు. గ్రామాల పారిశుధ్యంలో కీలక భూమిక పోషిస్తున్న పారిశుధ్య కార్మికులను ఉత్తమ సేవా సర్టిఫికేట్ తోపాటు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం దుస్తులు అందజేసి సఫాయి అన్న నీకు సలాం అన్న అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఎ పీవో గౌతమ్ పోట్రూ, డీఆర్డీఓ విద్యా చందన, డిపివో అప్పారావు, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, డిసిఓ విజయ కుమారి, ఐటిడిఎ ఇఇ తానాజీ, డిఇ రాజు, ఎంపిడిఓ రామకృష్ణ, తహసీల్దార్ నర్సింహారావు, ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సంకెళ్లు వేయడం దారుణం : తిమ్మిడి



**తిరుమలాయపాలెం, జూన్ 15 (మనం న్యూస్) :** మొన్న ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు. నిన్న యాదాద్రి భువనగిరి రైతులకు సంకెళ్లు. నేడు ఏ జిల్లా రైతులకు సంకెళ్లు పడతాయో తెలియని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి .అఖిల భారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు అన్నాడు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అడిగినందుకు ఖమ్మం రైతులకు సంకెళ్లు వేసిన ఘటన మర్చిపోకముందే యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి రైతులపై సంకెళ్లు. రేపు ఏ జిల్లా రైతులకు అని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్వాసిత రైతులకు బేడీలు వేసిన ఘటన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డిలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు. ఆర్ ఆర్ ఆర్ ఆన్లైన్ మెంట్ మార్పుపై ఆందోళన చేపట్టిన నలుగురు రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపి సంకెళ్లు వేయడాన్ని ప్రజలు మేధావులు విద్యావంతులు విద్యార్థులు కార్మికులు కర్షకులు మహిళలు ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. జాతీయ రహదారి విస్తరణ, రిలయన్స్ పైప్ లైన్ ఏర్పాటు, కాళేశ్వరం కాలువ నిర్మాణం కోసం మూడు దఫాలుగా భూములు కోల్పోయారని మళ్లీ వారి నుంచే భూములు లాక్కోవడం సరికాదన్నారు. గతంలో ఖమ్మంలో మిర్చి రైతులకు గిట్టుబాటు అడిగినందుకు సంకెళ్లు వేయించిన కేసీఆర్ మరొకసారి రాయగిరి రైతులకు సంకెళ్లు వేయటం తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానన్న కేసీఆర్ సంకెళ్లు వేయడమే నా బంగారు తెలంగాణ అని అన్నారు. రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు ఓవైపు చెప్పుకుంటూ మరోవైపు రైతుల్ని దొంగలకు సంకెళ్లు వేసినట్లు రైతులకు సంకెళ్లు వేయడం తెలంగాణ ప్రజానీకానికి అవమానకరమని ఇది కేసీఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు ఇప్పటికైనా ఆర్ఆర్ఆర్ ఆన్లైన్ మెంట్ డిజైన్ మార్చాలని అన్నారు. ఎలాంటి చెరతుల్లేకుండా రైతులను విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేశారు . అరెస్ట్ అయిన రైతులు పల్లెల యాదగిరి. గడ్డమీది మల్లేష్. మల్లెపల్లి బాల నరసింహ. అవిశెట్టి నిఖిల్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగాన్ని అవమాన పరుస్తూ నియంతల ప్రవర్తిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలని రాబోవు రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని కాలా గర్భంలో కలిసే విధంగా చేయాలని తిమ్మిడి హనుమంతరావు అన్నారు.

# బెదిరింపులకు భయపడేది లేదు

## బిజెపి నాయకుల ఆస్తులపై దాడులు చేయడం అనైతికం

## బిజెపి రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**మధిర,జూన్15(మనం న్యూస్):** వరసన బిజెపి నాయకుల పొలాల్లోని అగ్ని ప్రమాదాలు సంభవించటం మధిర మండలంలో బిజెపి నాయకులే టార్గెట్ గా కొందరు పనిచేస్తున్నారేమో అని, దీనికి కారణం మధిరలో సాండ్ మాఫియా అరాచకాలను ప్రశ్నించినందుకే అని బిజెపి రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మీడియాతో అన్నారు. గతంలో మల్లారం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు నాగేశ్వరరావు పొలంలో అగ్ని ప్రమాదం, బుధవారం రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు నైనా తన ఆయిల్ ఫామ్ తోటలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం ఎవరో కావాలని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు భావిస్తున్నామని, బెదిరింపులకు బిజెపి నాయకులు గాని కార్యకర్తలు గాని బెదిరేది లేదని అన్నారు. ప్రమాదవశాత్తు ఈ అగ్ని ప్రమాదాలు జరిగినవి కాదు ఉద్దేశపూర్వకంగానే ఎవరో కావాలనే పొలాలకు నిప్పు పెడుతూ నాశనం చేస్తున్నారని, బిజెపి నాయకుల ఆస్తులపై దాడులు చేయడం పిరికిపందలు చేసే అనైతికమైన చర్య అని కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఏమైనప్పటికీ ఉద్దేశపూర్వకంగా కక్ష సాధింపు చర్యలో భాగంగా ఎవరైనా వ్యక్తులు ఈ దాడులకు సాహసిస్తే పోలీసు వారు విచారణ కఠినమైన చర్యలు తీసుకోవడం వలన ఇటువంటి ఘటనలు పునరావృతం అవ్వకుండా ఉంటాయని, అగ్ని ప్రమాద విషయాన్ని తెలుసుకుని శ్రమించి మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్, ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, రుద్రప్రదీప్, ఖమ్మం ఖమ్మం కార్పొరేటర్, దొంగల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు,జిల్లా అధికార ప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరావు, రాముమోహన్ రెడ్డి, జేమ్ముల ప్రణీత్ రెడ్డి,పట్టణ,మరియు మండల అధ్యక్షులు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి,రావుల భారత్ రెడ్డి, నరేష్ రెడ్డి శివరాజ్ సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం : ఎంపిపి



**తిరుమలాయపాలెం, జూన్ 15 (మనం న్యూస్) :** తెలంగాణలో పల్లె ప్రగతి కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ బోడ. మంగీలాల్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా గురువారం తిరుమలాయ పాలెం మండలం కోక్కిరేణీ గ్రామంలో నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ....గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చేందుకు సీఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాక ముందు గ్రామాలు ఎట్లా ఉండే? తెలంగాణ వచ్చాక గ్రామాలు ఎట్లా ఉన్నాయో ప్రజలందరూ గమనించాలని అన్నారు. గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛతే లక్ష్యంగా దశలవారీగా పల్లె ప్రగతి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని ఆయన అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ట్రాక్టర్, ట్యాంకరు, ట్రాలీ ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీ, పల్లె ప్రకృతివనము, ఏవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ప్రతి ఇంటికి నల్లా ద్వారా శుద్ధిచేసిన మంచి నీటిని సరఫరా చేస్తున్న దేశంలోనే ప్రథమ రాష్ట్రం తెలంగాణ ఆయన అన్నారు.ఇవ్వాళ పల్లెల్లో పల్లె ప్రగతి పండుగ జరుగుతున్నదని అన్నారు. అనంతరం పంచాయతీ సిబ్బందిని ఎంపీపీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జయరాం, ఎంపీఓ రాజేశ్వరీ, స్థానిక ఎంపీటీసీ అంబేద్కర్, కో ఆప్షన్ సభ్యులు షేక్. సైపుద్దిన్ గ్రామ సర్పంచ్ గంట.నిర్మల - క్రిష్ణ, ఉపసర్పంచ్ ఉపేందర్, గ్రామ కార్యదర్శి రమేష్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు, ఫీల్ అసిస్టెంట్ మీయ, గద్దల.మధు, గుగ్గిళ్ల.అశోక్, తదితరులు పాల్గొన్నరు.

# కోక్కిరేణీ గ్రామ పంచాయితీ మల్టీ పర్పస్ సిబ్బందికి నెల జీతం బహుమానం

## ఇచ్చిన మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దిన్



**తిరుమలాయపాలెం, జూన్ 15 (మనం న్యూస్) :** మండల పరిధిలోని కోక్కిరేణీ గ్రామ పంచాయితీ మల్టీ పర్పస్ సిబ్బందికి తెలంగాణ దశాబ్ది వేడుకలలో భాగంగా పల్లెప్రకృతి కార్యక్రమంలో పంచాయితీ సిబ్బందికి నెల జీతం 6500/- రూపాయలు బహుమానం గా కో ఆప్షన్ సభ్యులు షేక్. సైపుద్దిన్ అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన నుంచి ఈ దశబ్దికాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలూ వివరించడం జరిగింది..అదేవిధంగా గ్రామస్థాయిలో గ్రామ పంచాయితీ సిబ్బంది మరియు ఆశ కార్యకర్తల పనితనం గురించి వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీ లాల్ , ఎంపిడివో జయరాం, ఎంపిఓ రాజేశ్వరి,స్థానిక ఎంపీటీసీ అంబేద్కర్, స్థానిక సర్పంచ్ గంట.నిర్మల- క్రిష్ణ, ఉపసర్పంచ్ సిరి గద్దె ఉపేందర్, గ్రామ కార్యదర్శి రమేష్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# నకిలీ కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## వ్యవసాయ శాఖ అధికారి సీతారాం రెడ్డి



**తిరుమలాయపాలెం, జూన్ 15 (మనం న్యూస్) :** నకిలీ కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి సీతారాం రెడ్డి తెలిపారు గురువారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో టాస్క్ఫోర్స్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ గ్రోమోర్ శ్రావ్య ఫెర్టిలైజర్స్ విత్తన దుకాణాల్లో తనిఖీలు చేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారాం రెడ్డి టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ కె వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ శ్రీనివాస్ టాస్క్ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మండలంలో మదన్ లాల్ విస్తృత పర్యటన



**కారేపల్లి, జూన్15 (మనం న్యూస్):** కారేపల్లి మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గురువారం విస్తృతంగా పర్యటించారు. గ్రామస్తులను పలకరిస్తూ, సమస్యలు, ప్రభుత్వ పథకాల లబ్ధి పై ఆరా తీస్తూ పర్యటన సాగించారు. కారేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని జడ్పీటీసీ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయమైన హోటల్ రాము ను పరామర్శించి ప్రమాదం గురించి ఆరా తీశారు. భాగ్యనగర్తండాలో జర్పుల రాకేష్ వివాహ వేడుకకు హాజరై నూతన వధు వరులను ఆశీర్వాదించారు. గేటుకారేపల్లి లో రైతు బంధు మండల మాజీ కన్వీనర్ హన్మకొండ రమేష్ ఇంట్లో జరిగిన శుభకార్యంలో పాల్గొన్నారు. అంతకు ముందు కారేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పేదలందరిని ఆర్ధికంగా పరిపుష్టి చేయటం కేసీఆర్ ఆలోచన అని దానికి అనుగుణంగా పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. చేతి వృత్తి దారులకు ఆర్ధిక భరోసా క్రింద రూ.లక్ష ఇవ్వటం హార్షనీయమన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేంధర్, నాయకులు మాదినేని ప్రసాద్, కిలారి కిరణ్కుమార్, కొత్త వెంకటేశ్వర్లు, కారుకొండ బోస్, అజ్మీర నరేన్, ఎస్కె.గౌసుద్దీన్, జర్పుల రమేష్, వాంకుడోత్ బన్సీలాల్, జూంకీలాల్, బానోత్ రాజేష్, రామారావు, దారావత్ వికాస్, పొడుగు హరీష్, రాచబంటి రామకృష్ణ పాల్గొన్నారు.

# మృతదేహాన్ని మార్చురీకి తరలించిన రిస్కీ టీం





**మధిర,జూన్ 15 (మనం న్యూస్):** మధిర రైల్వే స్టేషన్ రామాలయం దగ్గర సాధువు మృతి చెందగా ఎస్సై సతీష్, జిఆర్పి హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ రమేష్ సహకారంతో మృతదేహాన్ని రిస్క్యూ టీం నిస్సి హరిని పగిడిపల్లి మోసే ఆటో ద్వారా మధిర ప్రభుత్వ ఆస్పత్రి మార్చురికి తరలించారు.

# పంచాయతీల రూప రేఖలను మార్చిన సిఎం కేసీఆర్

## –పల్లె ప్రగతి దినోత్సవంలో ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**వైరా, జూన్ 15(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు ఖమ్మం జిల్లా వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆవిష్కరించి అనంతరం గొల్లపూడి గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేసి అనంతరం రైతు వేదిక ప్రారంభోత్సవం సభా కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పల్లె ప్రగతి దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారుకార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు పల్లె ప్రగతి కార్యక్రమం చేపట్టారు వేల కోట్లతో గ్రామాలను అభివృద్ధి చేశారు ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఆదర్శంగా నిలిచాయిసంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు బి ఆర్ ఎస్ పార్టీని స్థాపించారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కక్షపూరితంగా వ్యవహరిస్తుంది తెలంగాణ అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తుంది రాబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలి సంక్షేమ పథకాలు ఇంటింటికి అందే విధంగా కృషి చేయాలి ఈ సందర్భంగా రైతు వేదిక భవనంలో పాలడుగు గ్రామానికి చెందిన రైతు రుణమాఫీ పంట నష్టపరిహారం అందలేదని ఎమ్మెల్యే రాములు నాయక్ ఎమ్మెల్సీ తాతా మధు కు ఫిర్యాదు చేశాడు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏడిఏ బాబురావు,ఎమ్మెల్సీ తాతా మధు, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, గొల్లపూడి సర్పంచ్ పసుపులేటి వినోద, గొల్లపూడి ఎంపిటిసి బాణాల లక్ష్మీనరసమ్మ , వైరా ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, వైరా ఎంపీపీ వేల్పుల పావని, వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, దిశా కమిటీ సభ్యులు కట్టాకృష్ణార్జున రావు, బి ఆర్ఎస్ నాయకులు పసుపులేటి మోహన్ రావు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు, బాణాల వెంకటేశ్వరరావు , రైతుబంధు మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ తాతా బసవయ్య , వైరా టౌన్ అధ్యక్షులు మద్దెల రవి, బి ఆర్ఎస్ నాయకులు మచ్చా బుజ్జి, డాక్టర్ కాపా మురళీకృష్ణ ,మిట్టపల్లి సత్యంబాబు, పులిగుట్ట టెంపుల్ చైర్మన్ షేక్ సైదా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేల్పుల మురళి, వైరా ఎంపీడీవో శ్రీదేవి, వైరా ఎండిఓ జోత్స్న, ఏవో పవన్, మోరంపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ,కేటీఆర్ విజన్ తో మున్సిపాలిటీల అభివృద్ధి

## ఎమ్మెల్యే సండ్ర,



**సత్తుపల్లి, జూన్ 15 (మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లి మునిసిపాలిటీ ఎదుట నూతనంగా నిర్మించిన కాకతీయ కళాతోరణ ద్వారాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గురువారం ప్రారంభించారు. అనంతరం జరిగిన మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్, విజన్‌తో తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు సపాయి సలాం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం జరుగుతుందని, పట్టణంలో సాయంత్రం ఐదు గంటలకు జీవిమాల్ నుంచి మున్సిపాలిటీ ఆవరణ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మున్సిపాలిటీ ఆవరణంలో సత్తుపల్లి పట్టణ ప్రగతి గురించి వివరించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సుజాత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమ వాసు, స్థానిక ఏసిపి రామానుజం, పట్టణ సీఐ కరుణాకర్, ఎస్ట్స రాము, మున్సిపాలిటీ పలువురు వార్డ్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ విజన్ తో తెలంగాణలో పల్లెలు అభివృద్ధి

## – కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 15(మనం ప్రతినిధి) :** సిఎం కేసీఆర్ విజన్ తో తెలంగాణలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సీఎం కృషిని ప్రశంసించారు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా చుంచుపల్లి మండలం పెనగడపలో పల్లె ప్రగతి కార్యక్రమంలో ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని శ్రప్రతి పల్లెకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి అభినందనీయమని ఎమ్మెల్యే వనమా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వనమా రాఘవేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ బాధవత్ శాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, జెడ్పి సీఈవో విద్యలత, ఎంపిడిఒ మంగమ్మ, ఎంపిఓ సత్యనారాయణ, సర్పంచ మాలోతు కళావతి, ఉప సర్పంచ్ కట్ట సంతోష్, రైతు సమన్వయ సమితి సభ్యుడు కరుణాకర్, టీబీజీకేస్ నాయకులు ఎండి. రజాక్, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఆచ్చ నాగరాజు, అచ్చ నరేందర్, బోడ గణేష్, వెంకటేశ్వర్లు, జంబులింగం, కట్ట నరసింహారావు, రమేష్, వీరభద్రం, సాంబశివరావు, ఎస్.కె పాషా, భార్గవ్ మరియు పంచాయతీరాజ్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం

## పంచాయతీ కార్మికులకు సన్మానం



**వైరా, జూన్ 15(మనం న్యూస్):** ముసలిమడుగు గ్రామ పంచాయతీలో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ చింతనిపు సుధారాణి పంచాయితీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం సర్పంచ్ చింతనిప్పు సుధారాణి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో గ్రామంలోని పంచాయతీ కార్యాలయం మొదలుకొని స్కూల్ నుండి మళ్ళీ పంచాయతీ ఆఫీస్ చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కృష్ణ, మాజీ సర్పంచ్ చింతనిప్పు కరుణాకర్రావు, వార్డ్ మెంబర్ సంగెపు, మాజీ ఎంపీటీసీ తడికమళ్ళ నాగేశ్వరావు, మల్టీ పర్పస్ వర్కర్స్ విసనపల్లి శ్రీనివాసరావు, శ్రీను, ఆశలు ప్రమీల, విజయ, సంపూర్ణ, రాధా, ఆరాధన, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**కూసుమంచి, జూన్ 15: ( మనం న్యూస్ )** :తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కూసుమంచి రాజీవ్ చౌక్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో 10 కేజీల కేక్ ను మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ చేసి స్థానిక చిరు వ్యాపారులకు, ప్రయాణికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ఖమ్మంలోని అనాథశ్రమంలో పండ్లు, బ్రెడ్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను ప్రభుత్వ ద్రుష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మండుటెండను సైతం లెక్క చేయకుండా ప్రజా జీవితంలో 1000 కిలోమీటర్ల పాటు 100 రోజుల నుంచి విరామం లేని పాదయాత్రను కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వంలోకి తీసుకొచ్చేందుకు ఆయన చేస్తున్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్ష కార్యదర్శిలు బాధవత్ నరేష్,బుస్సా మాధవ రెడ్డి, గుగులోత్ లచ్చు ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యదర్శి బానోత్ హరినాద్ , జర్పుల నాగేశ్వరరావు , బెజవాడ శ్రీను, లోకా నాయక్, గుడేల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షుడ్ని కలిసిన మండల నేతలు

**కూసుమంచి, జూన్ 15: ( మనం న్యూస్ )** :ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని కూసుమంచి మండల కిసాన్ కాంగ్రెస్ నూతన కమిటీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. కూసుమంచి మండల కిసాన్ కాంగ్రెస్ నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా బాదావత్ నరేష్, ఉపాధ్యక్షుడు బుస్సా మాదవ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి లచ్చు నాయక్ ను నియమించినందుకు వారు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. కిసాన్ కాంగ్రెస్ పార్టీ తరుపున అత్యావసరంగా గ్రామకమిటీలను నియమించాలని, పూర్తి స్థాయి మండల కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్యా, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు హుస్సేన్, మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి తదితరులు హాజరైయ్యారు.



# పామాయిల్ గెలల ధర పతనం

## మంత్రి పువ్వాడను కలసిన రావు జోగేశ్వరరావు

**అశ్వారావుపేట రూరల్, జూన్ 15 (మనం న్యూస్):** పామాయిల్ సాగు అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో ప్రధానం గా సాగుతుంది. ఇక్కడి రైతులు పొందుతున్న స్తిరమైన ఆదాయం చూసి రాష్ట్ర వ్యాప్తంగా పంటను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. టన్ను పామాయిల్ పండ్ల గెలల ధర గరిష్టంగా జూన్ 2022 లో రూ.23.467.00 పలికింది. ఈ ధర క్రమేణా పతనమవుతూ మే 2023 లో రూ.13,346.00 చేరింది. మన దేశం దిగుమతి చేసుకుంటున్న క్రూడ్ పామాయిల్ (సీ పీ ఓ) పై ప్రస్తుతం దిగుమతి సుంకాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. దీని ఫలితంగా ఈ నెలలో (జూన్ 2023) సీ పీ వీ ధర మరింత తగ్గుతుంది. దీని ప్రభావంతో పామాయిల్ పండ్ల గెలల ధర గణనీయంగా తగ్గుతుందని అంతర్జాతీయ మార్కెట్లో సీ సీ ఓ ధరల సరళిని పరిశీలిస్తుంటే అర్ధమవుతుంది. ధర పతనం నుంచి రైతాంగాన్ని కొంత మేరకైన కాపాడాలంటే కింది చర్యలు తీసుకుంటే సాధ్యమవుతోందని నిపుణులైన రైతులు అభిప్రాయపడుతున్నారు.1) పోర్టు ధర కంటే తక్కువకు మన సీపీఓ ను అమ్ముతున్నారు. ప్రస్తుతం టి యస్ ఆయిల్ ఫెడ్ యాజమాన్యంలోని ఫ్యాక్టరీల్లో ఉత్పత్తి చేసిన సీపీఓ ను ఇండోనేషియా మలేషియాల నుంచి దిగుమతి చేసుకున్న సీపీఓ కంటే తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల నుండి రిఫైనరీలకు వుండే దూరం కంటే తెలంగాణా లోని అశ్వారావుపేట, అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీల దూరం తక్కువ. దీని ద్వారా ట్రాన్స్పోర్ట్ చార్జీలు మన సీపీఓకు తక్కువ. మనం ఉత్పత్తి చేసిన సీపీఓను పోర్టు ధర తో సమానంగా అమ్మడం ద్వారా మన పామాయిల్ రైతులకు టన్ను పామాయిల్ గెలలకు సుమారురూ.2 వందల నుంచి 6 వందల వరకు అదనంగా చెల్లించవచ్చు.2) ధరల పతనాన్ని అడ్డుకునేందుకు బై ప్రోడక్ట్ మీద వస్తున్న ఆదాయంలో కొంత బాగాన్ని రైతులకు ప్రస్తుతం చెల్లిస్తున్న గెలలు,పామాయిల్ గింజల ధరకు జోడిస్తే రైతులను అదుకోనవచ్చును.3) కేంద్ర ప్రభుత్వ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ శాఖ 13-14/2021 లేఖ రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. దీని సారంశం సీపీఓ అమ్మకం ధరలో హెచ్చు తగ్గులకు సంభందం లేకుండా టన్ను పామాయిల్ గెలల ధర రూ.13346.00 రైతులకు చెల్లించాలి. ఈ ఎం.ఓ.యు కు అంగీకారం తెలిపితేనే ఇది అమలవుతుంది. ఇది అమలైతే రైతులు రాబోయే కాలంలో దశాబ్దాల పాటు తీవ్రంగా నష్టపోతారు. ఈ ఎం.ఓ.యు ను ప్రభుత్వం అంగీకరించకుండా చర్యలు తీసుకొనగలరు. ఈ విషయాలపై టి.యస్. ఆయిల్ ఫెడ్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి రైతులకు న్యాయం చేయమని రైతుల తరుపున దమ్మపేట జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు మంత్రి పువ్వాడను కోరారు. ఈ మేరకు ఖమ్మంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వివరించారు.



# ఆలిండియా లాయర్స్ యూనియన్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 15 (మనంప్రతినిధి) :** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, తెలంగాణ రాష్ట్ర, తృతీయ మహాసభలు 2023 జ్యూన్ 17, 18 తేదీల్లో, యాదాద్రి-భువనగిరి జిల్లా, భోనగిరి బై పాస్ రోడ్ లోని హోటల్ న్యూ దీప్తిలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానున్న రాష్ట్ర మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం లోని న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఉపాధ్యక్షుడు జలసూత్రం శివరాం ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం నాడు కోర్టు ప్రాంగణంలో మహాసభల పోస్టర్ ను ఆయన ఆవిష్కరిస్తూ, మహాసభల ప్రారంభ సభను ఉద్యేశించి విశ్రాంత సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. భోజన విరామం అనంతరం ప్రతినిధుల సభ ఉంటుందని, రెండవ రోజు ఉదయం సదస్సు జరుగుతుందని ఆయన అన్నారు. 'రాజ్యాంగం మరియు న్యాయ వ్యవస్థ' అనే అంశం పై గౌరవ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, 'న్యాయ ప్రక్రియలో న్యాయవాదుల పాత్ర' అనే అంశం పై జస్టిస్ కె. లక్ష్మణ్ ప్రసంగిస్తారని, తెలంగాణ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఏ.నర్సింహా రెడ్డి సందేశం ఇస్తారని శివరాం తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య ఆహ్వానితులుగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.వి. సురేంద్రనాథ్ హాజరౌతారని, రెండవ రోజు కూడా భోజన విరామం అనంతరం ప్రతినిధుల సభ కొనసాగుతుందని, మహాసభల ముగింపులో రానున్న రెండు సంవత్సరాల కాలానికి న్యాయవాదుల సంఘానికి బాధ్యత వహించే నూతన కమిటీని ఎన్నుకుంటారని ఆయన ప్రకటించారు. న్యాయవాదులు ఈ మహాసభలకు హాజరు అయ్యి, ప్రారంభ సభ ఉపన్యాసం, సదస్సుల్లోని ప్రసంగాలతో తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకునే అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా, ప్రతినిధులుగా పాల్గొనే వారు తమ సలహాలు, సూచనలు చర్చల ద్వారా సంఘాన్ని మరింత అభివృద్ధి పరచాల్సిందిగా, మహాసభలను జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు కమిటీ అధ్యక్షులు కెఐలు పుల్లయ్య, కార్యదర్శి కిలారు పురుషోత్తం, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబు రావు, ఐ ఏ ఎల్ నాయకులు భాగం మాధవ రావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, న్యాయవాదులు పి వీ కే అనంద్, పి నాగేశ్వర రావు, నల్లమల ప్రతిభ పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి : సర్పంచ్ యాతాకుల లక్ష్మి

**నేలకొండపల్లి, జూన్ 15(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా సదాశివపురం గ్రామపంచాయతీలో పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ శ్రీమతి యాతాకుల లక్ష్మి గ్రామ ప్రజలతో ర్యాలీగా బయలుదేరి గ్రామపంచాయతీ నందు జాతీయ పతాకావిష్కరణ చేశారు మరియు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను శాలువా మరియు ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించి వారికి యూనిఫామ్ ను ఇతర సామాగ్రిని అందించడం జరిగింది. తదుపరి గ్రామసభ నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించడం జరిగింది. కార్యక్రమం నందు ఉప సర్పంచ్ మేళ్లచెరువు నాగేశ్వరరావు , పంచాయతీ కార్యదర్శి మహేష్ , పంచాయతీ పాలకవర్గం భీమాల చెన్నప్ప జిల్ల పల్లె జ్యోతి, కొమ్ము రాణి ,కారు మంచి ధనలక్ష్మి, ఆశ కార్యకర్తలు జయమ్మ, అన్నపూర్ణ, గ్రామ దీపిక ప్రమీల, పెద్దలు మహిళలు పాల్గొనడం జరిగింది.



# ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డును సన్మానించిన ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 15 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం యూనిట్ లో హోంగార్డుగా పనిచేయుచున్న షేక్ మస్తాన్ గురువారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి కార్యాలయం నందు ఎస్పీ డాక్టర్ వినీత్ జి మస్తాన్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తెలిపారు. పోలీస్ శాఖ తరపున వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ విజయ్ బాబు, ఆర్ఐ హోంగారడ్స్ సుధాకర్, ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావు, జిల్లా హోంగార్డ్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# షార్ట్ సర్క్యూట్ కారణం గా పామయిల్ తోట దగ్ధం

**దమ్మపేట, జూన్ 15(మనం న్యూస్) :** మండలంలోని పట్వారిగూడెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం గా నాలుగు ఎకరాల చేతికి వచ్చిన పామాయిల్ తోట దగ్ధం అయినది. పెంకె రాజారావు అను రైతు ప్రతి రోజులాగే పొలం చుట్టూ తిరిగి నీటి సదుపాయం చూసి ఇంటికి వెళ్లి తిరిగి మరుసటి రోజు పామయిల్ చేలోకి వెళ్ళగానే కాలిన తోట కనిపించడంతో బోరున వినిపించాడు. సాటి రైతులు రాజారావు ని ఓదార్చారు, వెంటనే విషయం తెలుసుకున్న వెంటనే దమ్మపేట పైడి వెంకటేశ్వరావు దొడ్డాకుల రాజేశ్వరరావు కొయ్యల అచ్యుతరావు చెలికాని భాస్కర్ రావు రైతుని పరామర్శించి ప్రభుత్వపరంగా ఏదైనా సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.



# ఘనంగా సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**నేలకొండపల్లి, జూన్ 15(మనం న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆదేశానుసారం గురువారం నేలకొండపల్లి పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నందు పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సిఎల్పీ నేత మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మండల మహిళా అధ్యక్షురాలు కోరట్లగూడెం యంపిటిసి రేగురి వాసవి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.సి అధ్యక్షులు బోడ్డు బోందయ్య, పాలేరు నియోజకవర్గ ఓబీసీ సెల్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండల నాయకులు దోసపాటీ శేఖర్, చిట్టా సైదారెడ్డి, యస్.సి సెల్ నాయకులు సూరేపల్లి రవి, యస్.సీ.సెల్ అధ్యక్షులు జెల్లిపెల్లి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ మాగం సైదులు, బెల్లం వాసు, మీసాల విజయ్, చిలకల లింగయ్య, బాబు, మార్తి నాగరాజు, లోకేష్, మార్తి కన్నయ్య, ఏలూరి శ్రీనివాసరావు, గండు జానయ్య, రోషన్, లక్ష్మయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, బానోతు నరేష్, పగిడిమర్రి అజయ్, వంగూరి బాలాజీ,ధనవత్ హరి,గట్టిగుండ్ల విజయ్, కోలికపొంగు శశి,కుక్కల శ్రీను,సాయి యాదవ్,గట్టిగుండ్ల తిరుపతిరావు, రాఘవ, గోపి, కర్రి క్రిష్ణ, తేజ తదితరులు పాల్గొన్నారు..



# ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు తెలపాలి

**మహబూబాబాద్ జూన్ 15 (మనం ప్రతినిధి):** జిల్లా ఓటర్ల జాబితా ముసాయిదాను ఆగస్టు రెండో తేదీన ముద్రించి అందించడం జరుగుతుందని అట్టి జాబితాపై అభ్యంతరాలను ఆగస్టు 31వ తేదీలోగా అందించాలని జిల్లా కలెక్టర్ శశాంక అఖిలపక్ష పార్టీ ప్రతినిధులను కోరారు.గురువారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఓటరు జాబితా ముసాయిదా ముద్రణపై అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ముసాయిదా పై అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు అభ్యంతరాలను తెలపాలని కోరారు.ఆగస్టు 2వ తేదీన ఓటరు జాబితాను ముద్రించి పార్టీ ప్రతినిధులకు అందించడం జరుగుతుందని అట్టి జాబితా ముసాయిదా పై ఆగస్టు 31వ తేదీలోగా అభ్యంతరాలు అందించవచ్చునని తెలియజేశారు సెప్టెంబర్ 22 వరకు క్లెయిమ్స్ ఆబ్జెక్షన్స్ స్వీకరించడం జరుగుతుందన్నారు సెప్టెంబర్ 29న సప్లమెంటరీ ఓటర్ జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు అక్టోబర్ 4వ తేదీన ఓటర్ల తుది జాబితా ముద్రించడం జరుగుతుందన్నారు.అర్హులైన వారిచే ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేయించాలన్నారు అదేవిధంగా వారి పేరు సరిచూసుకోవాలని అలాగే చిరునామా ఇంటి నెంబరు వంటివి పొరపాట్లను దరఖాస్తు ద్వారా అందజేసి సరి చేయించుకోవచ్చునన్నారు మృతుల ఓట్లు తొలగించడం



జరిగిందని వలసలు మహిళలు వివాహాలు చేసుకుని వెళ్లిపోయిన వారు బదిలీ అయిన వారు ఓటర్ల వివరాలు పరిశీలించాలన్నారు.జూన్ 26 నుండి ఆగస్టు 2వ తారీఖు వరకు ఈవీఎం మిషన్ల పరిశీలన కార్యక్రమం చేపడుతున్నందున అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని ఏజెంట్లను నియమించుకోవాలని కలెక్టర్ కోరారు ప్రతి మిషను వెయ్యి ఓట్లు కచ్చితంగా పడుతున్నాయా లేవా పరిశీలించుకోవాలన్నారు జిల్లాలో 531 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్వోలు ఉన్నారని ప్రతి ఒక్కరికి ప్రతిరోజు 50 నుండి 60 డోర్ టు డోర్ సర్వే చేయాలని ఆదేశించామన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్లో 1200 నుండి 1500 వరకు ఓటర్ల జాబితా ఉంటుందన్నారు.ఈ అఖిలపక్ష సమావేశంలో పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి రక్తపు బొట్టు వరకు పాలకుర్తి ప్రజల కోసం పనిచేస్తా

### – పాలకుర్తిలో కాంగ్రెస్ ను ఛాంపియన్ గా నిలపడమే లక్ష్యం
### – ప్రజా కంటక పాలనకు చరమగీతం పాడుదాం
### – ఎన్నారై, కాంగ్రెస్ నేత హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, జూన్ 15( మనం న్యూస్) :** చివరి రక్తపు బొట్టు వరకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజల కోసం పనిచేస్తానని, శేష జీవితం నియోజకవర్గానికే అంకితమని ఎన్నారై, కాంగ్రెస్ నేత హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని వెలికట్ట శివారు రామ ఉపేందర్ గార్డెన్ లో కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ఎన్ఆర్ఐ ఝాన్సీ రెడ్డి పాల్గొని కీలకోపన్యాసం చేశారు.అంతకుముందు తొర్రూరు పట్టణ కేంద్రంలో వందలాది వాహనాలతో ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.పట్టణం కాంగ్రెస్ మయమైంది.పాలకుర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాలను పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు.అనంతరం వారిని ఉద్దేశించి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.....40 ఏళ్లుగా తాను, తన భర్త రాజేందర్ రెడ్డి అమెరికాలో ఉన్నప్పటికీ, తమ మనసంతా నియోజకవర్గ ప్రజలపైనే ఉండేదని తెలిపారు. పదవిలో లేకపోయినా ప్రజాసేవ చేసామని, సొంత ఖర్చుతో నియోజకవర్గంలో అనేక సౌకర్యాలు కల్పించామని గుర్తు చేశారు. అమెరికాలో సకల భోగభాగ్యాలు ఉన్నప్పటికీ వాటన్నింటినీ వదిలి పాలకుర్తి ప్రజల నడుమ సాధారణ జీవితం గడపాలని అనుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సేవలో తరిస్తానని పేర్కొన్నారు. 40 ఏళ్ల జీవితం అమెరికాలో గడిచిందని, శేష జీవితం పాలకుర్తి ప్రజలకే అంకితమని తెలిపారు. నియోజకవర్గంలో హస్తం గుర్తుకు, కాంగ్రెస్ పార్టీకి వేల సంఖ్యలో అభిమానులు ఉన్నారని, వారి గుండెల్లో పార్టీ గూడు కట్టుకుందని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఆ లోటును తీర్చేందుకు, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. రెండు మూడు రోజుల్లో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి పై అధిష్టానం నుంచి ప్రకటన వెలువడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటినుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని, ప్రతి తలుపు తడతానని, ప్రతి ఒక్కరి గుండె



చప్పుడు వింటానని హామీనిచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఐక్యంగా ఉండి పార్టీని పటిష్టపరుచుకోవాలని పిలుపునిచ్చారు. కుటుంబంలో విభేదాలు ఉండటం సహజమేనని వాటిని సరిదిద్దుకొని ముందుకు సాగాలని కోరారు. కాంగ్రెస్ గెలిచాక నియోజకవర్గ అభివృద్ధికి 100 శాతం అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు.టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు.సుదీర్ఘ విరామం అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ సభ నిర్వహించడంతో కార్యకర్తల్లో జోష్ నిండింది. సభా ప్రాంగణం జై కాంగ్రెస్ నినాదాలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, తొర్రూరు, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హామ్యా నాయక్, రాపాక సత్యనారాయణ, తొర్రూరు, పాలకుర్తి, పెద్ద వంగర, రాయపర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల పార్టీ అధ్యక్షులుజక్కుల రాంరెడ్డి, చెవిటి సధాకర్, గిరగాని కుమారస్వామి, ముద్దసాని సురేష్, ప్రభాకర్, సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చాపల బాపు రెడ్డి, అచ్చిరెడ్డి, కందాడి అశోక్ రెడ్డి, మేకల కుమార్, సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మనం మహబూబాబాద్

# ప్రగతి పథంలో గ్రామాలు

### – డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్
### – కేసీఆర్ విజన్ తోనే మార్పు: ఎంపీ కవిత





**మరిపెడ, జూన్ 15(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు ప్రగతి పథంలో దూసుకెళ్తున్నాయని, తొమ్మిదేళ్లలో పట్టణాలతో సమానంగా గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మండలంలోని చిల్లంచర్ల, రాంపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మానుకోట జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. తొలుత బీఆర్ఎస్ శ్రేణులు ఎంపీ ఎమ్మెల్యేకు గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. గిరిజన నృత్యాలు ఆటపాటలతో కోలాహలంగా కార్యక్రమాలు కొనసాగించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల్లో మౌళిక వసతుల కల్పన, ప్రజలకు సంక్షేమం అందించి సమసమాజ స్థాపనే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం లభిస్తుందని, బీసీల ప్రోత్సాహంతో వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కరించేందుకే ప్రజాక్షేత్రంలోకి వస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ కేసీఆర్ విజన్ తోనే నేడు పల్లెలు కొత్త రూపును సంతరించుకున్నాయని, ప్రతి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల సౌకర్యార్థాం డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, ఇంటింటికి తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనే పథకాలు ప్రవేశ పెట్టామని, నేడు దేశంలోని పలు రాష్ట్రాలు తెలంగాణ పథకాలను వారి రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచ దేశాలు మెచ్చుకుంటున్నాయని, జాతీయ అవార్డులే అందుకు నిదర్శనమన్నారు. దేశంలో ని ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు 90శాతం తెలంగాణకు రావటం ఈ ప్రాంత అభివృద్ధికి సూచకమన్నారు. మరో మారు కేసీఆర్ ను గెలిపించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, ఆయూబ్ పాషా, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, ఎంపీటీసీ నరేష్, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మెన్ రాంపెల్లి రవి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దశాబ్ది పట్టణ ఉత్సవాలు విజయవంతం చేయాలి

### – మున్సిపల్ కమిషనర్ ఏ రాజు



**మరిపెడ, జూన్ 15(మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 16 వ రోజు పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మానవహారం ర్యాలీని విజయవంతం చేయాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ ఏ రాజు అన్నారు. గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ ప్రగతి దినోత్సవ సందర్భంగా స్థానిక ఆడిటోరియం వద్ద డ్వాక్రా సంఘాలు మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాక కార్గిల్ సెంటర్ నుండి ఆడిటోరియం వరకు పట్టణ ప్రగతిని తెలియజేస్తూ కళాకారులచే డప్పు, కోలాట దళాలతో నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత, డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా కలెక్టర్ కె శశాంక్ , అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ సింధూర కుమారి, వార్డు కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.